## యువతకు అండగా 'యువగళం'

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : యువతకు అండగా టీడీపీ యువ నాయకుడు నారా లోకేశ్ చేపడుతున్న యువగళం పాదయాత్రను టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షుడు, నాయకులతో కలిసి యువగళం పోస్టర్‌ను విడుదల చేశారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మూడున్నర లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఉత్తితి జాబ్ క్యాలెండరుతో యువత గొంతు కోశాడని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో అందరూ ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు నారా లోకేశ్ పాతయాత్రకు ఉపక్రమించారని ఆయన పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షడు బోయిన రమేష్, బగాది శేషు, టీడీపీ నాయకులు మెండ దాలినాయుడు, తర్ర రామక్రిష్ణ, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి శ్రీకాంత్ సహకారంతో పాఠశాలకు కరెంటు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : మండలంలోని డొంకలబడవంజ ప్రాథమిక పాఠశాలకు సుమారు 10 సంవత్సరాల నుంచి కరెంటు లేదని విధ్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర తూర్పుకార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ వద్దకు తీసుకువెళ్లగా వెంటనే ఆయన స్పందించి ఆయన సహకారంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో పాఠశాలకు కరెంటు లైన్ ఏర్పాటు చేయాలనుద్దేశ్యంతో పాఠశాలకు కరెంటు లైన్ ఏర్పాటు చేసి ఆదివారం కరెంటు మీటరును పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కొల్ల నీరజాక్షి చేతుల మీదుగా చైర్మన్ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిలారి వెంకటరమణ, గేదెల ఇంద్రమోహన్, శ్రీనువాసరావు,కొల్ల అన్నం నాయుడు, కాగితాపల్లి అర్జున్,కిలారి ప్రసాద్, గేదెల లీలాద్రి, విశ్వేశ్వర రావు, బుక్క చంద్రరరావు, సతివాడ శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు తధితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు సమాజానికి వెలుగు

విశాలాంధ్ర - సోంపేట : ఆడపిల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కుటుం బానికే కాకుండా సమాజానికి ఓ వెలుగు అని స్థానిక సంస్కారభారతి విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు డాక్టర్ నిమ్మన దాసు, వై.దేవరాజు, శ్రీనుబాబు పేర్కొన్నారు. కళాశాల ఆవరణలో సోమవారం బాలికల దినోత్సవం సంద ర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై కుటుంబాన్ని క్రమశిక్షణగా ఉంచడంలో స్త్రీ పాత్ర ఎంతో అమూల్యమైనదని అన్నారు. ఈ వ్యవస్థలో బాలికలు సైతం అన్ని రంగాల్లోనూ ప్రతిభ చాటడం వారి సామర్థ్యానికి నిదర్శనమని కొనియాడారు. ఇటువంటి బాలికలు పట్ల పురుష సమాజం గర్వ పడాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో బాలిక ఆకృతిలో విద్యార్థిని విద్యార్థులచే రూపొం దించబడిన చిత్రం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శ్రీరామ్మూర్తి, కవిబాబు, ఎఓ పాపారావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రాల ప్రాధాన్యత పెరగాలి

విశాలాంధ్ర - పోలాకి : బాలింతలు గర్భిణీలు కేంద్రానికి రారు ప్రభుత్వం ఎంతో ఆశయంతో ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాలు ప్రాధాన్యత పెరగాలని లబ్ధిదారులు కోరుతున్నారు. కోదూరు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అంగన్వాడి రెండు కేంద్రాలలో 20 మంది పిల్లలు ఉండవలసిన చోట 14 మంది ఉన్నారు. సిబ్బంది హాజరులో ఉన్న ప్పటికీ బాలింతలు గర్భిణీలు కేంద్రానికి రావడం లేదని వీరికి చెందిన ఆహార సామాగ్రిని తీసుకోవడం లేదని సిబ్బంది తెలిపారు. ఎంతో విలువైన పోషక పదార్థాలతో కూడిన ఆహార పదార్థాలను గర్భిణీ బాలింతలకు పంపిణీ చేయవలసి ఉన్నప్పటికీ చేయకపోవడం పట్ల పలువురు ఇబ్బంది పడుతున్నారు. అయితే ఆరోగ్య పరమైన మెనూను గర్భిణీ స్త్రీలు బాలింతలకు అవగాహన కల్పించకపోవడం పట్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలింతలు గర్భిణీలుకు పంపిణీ చేయవలసిన మెనూ గూర్చి పర్య వేక్షకులు అవగాహన కల్పించడం లేదని పర్యవేక్షణ లేకపోవడమే కారణమని పలువురు చెప్పుకుంటున్నారు. కావున ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు పర్యవేక్షకులు కేంద్రాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

## కేన్సర్‌పై అవగాహన అవసరం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా శ్రీకాంత్, డా వంశీ కృష్ణ అన్నారు. కేన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం జలుమూరులో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. స్త్రీలలో రొమ్ము, సెర్విక్స్ క్యాన్సర్, మగవారిలో ప్రొస్టేట్ క్యాన్సర్ ఎక్కువుగా వస్తున్నాయన్నారు. కేన్సర్ వ్యాధి పై అవగాహన పెంచుకుని ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారించవచ్చని తెలిపారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు : సీపీఐ జిల్లా నాయకులు సుందర్‌లాల్

విశాలాంధ్ర - పలాస : విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని, 32 మంది ప్రజల బలి దానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందామని సిపిఐ జిల్లా నాయకులు చాపర సుందరలాల్ అన్నారు. విశాఖపట్నంలో 30వ తేదీన జరిగే కార్మికుల సదస్సుకు విరివిరిగా పాల్గొనాలని, సోమవారం పలాస ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణకు గురవుతున్నాయని, ఆదానీ, అంబానీ, పోస్కో లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, దేశం సొంత గనులు లేకపోయినప్పటికీ ఎంతో వృద్ధి రేటుతో ముందుకు సాగుతున్న ఉత్తరాంధ్ర గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును పోస్కో కంపెనీకు అమ్మకానికి చూపడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలోనే కొనసాగడానికి ఉక్కు కార్మికులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, సిపిఎం నాయకులు నెయ్యిల గణపతి, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు మద్దిలి వినోద్, తంగుడు వీర్రాజు, సంతోష్ వండా, రవి, వి.కృష్ణారావు, పిన్నింటి నాగేశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మండలం లఖందిడ్డి పంచాయతీ లఖందిడ్డి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సంద ర్భంగా దువ్వాడ మాట్లాడుతూ గడపగడపను సందర్శించి అందించిన సంక్షేమాన్ని ఆరా తీస్తున్న సమయంలో అక్క చెల్లెమ్మలు స్పందిస్తూ జగనన్న పట్ల వారి కళ్ళల్లో ప్రతి ఫలిస్తున్న కృతజ్ఞతా భావం వర్ణనకు అందదని అన్నారు. ప్రజల అశీస్సులు పుష్కలంగా జగనన్నకు ఉన్నట్లు స్పష్టం అవుతో దన్నారు. దేవునిదయతో ప్రజాశీస్సులతో జగనన్న మరో ఇరవై పాతిక సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొన సాగడం ఖాయం అన్నారు. ఈ కార్య క్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల సచివాలయ కన్వినర్లు ఇన్‌చార్జీ గడ్డవలస నాగభూషణరావు, స్థానిక సర్పంచ్ బమ్మిడి గణపతి స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల పరిషత్ ఉపా ధ్యక్షులు దుక్క రోజారామక్రిష్ణ, సర్పంచ్‌లు కాళ్ళ సంజీవరావు, బలగ సూర్య రావు, జిల్లా రైతుభరోసా అడ్వైజరి కమిటీ సభ్యులు కవిటి రామరాజు, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కోటబొమ్మాళిలో గల పశు వైద్యశాలలో పశువైద్యాధికారులు ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షత్సవాలు సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోదక టికాల కార్య క్రమాన్ని ఆయన ప్రక్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంద లోకనాధం, పశు వైద్యాధికారి ఎల్. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారించడానికి మరింత కృషి

విశాలాంధ్ర - మెళియపుట్టి : గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు మరింత దగ్గర కావలసిన అవసరం ఎంతైనా ఉందని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలో గల మారుమూల ప్రాంతంలో నున్న నేలబొంతు గిరిజన గ్రామంలో డివిజనల్ స్థాయి స్పందన కార్య క్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో మారుమూల ప్రాంతాల గ్రామాలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొ ంటున్న వివిధ సమస్యలు పరిష్కరి ంచాలని కోరుతూ డివిజన్ పరిధిలోనున్న వేరువేరు ప్రాంతాల నుంచి ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు వచ్చి వినతి పత్రాలు అందించారు. మెళియాపుట్టి మండలంలోని ఆంపురం, కేరాసింగి తదితర గ్రామాలకు రహదారి నిర్మాణాలు చేపట్టాలని సర్పంచ్ ఆదిలక్ష్మి కోరారు. పెంగువాడ గ్రామానికి చెందిన బందపల్లి ఆదెమ్మ తో పాటుగా పలు వురు పోడుపట్టాలు మంజూరు చేయాలని, నేల బొంతు గ్రామంలో గల స్మశాన వాటికకు రహదారి కల్పించాలని, పొగడవెల్లి అంగన్వాడి కేంద్రంలో ఆయాను నియ మించాలని, దీనబంధుపురం గ్రామానికి చెందిన ఎస్.వెంకటేష్ ఆర్బికేల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం టార్గెట్లు పూర్త య్యాయని ఆర్‌బికే సిబ్బంది తెలియజే స్తుండ డంతో తమ దగ్గర ఉన్న ధాన్యాన్ని ఎవరికి అమ్మాలో తెలియని నిస్సహాయ స్థితిలో మారుమూల గ్రామాలలోని ప్రజలు రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఈ సమస్యను సకాలంలో పరిష్కారం చేసి రైతులకు ఆదుకోవాలని పలువురు రైతులతో పాటు సర్పంచులు, ప్రజాప్రతినిధులు స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లి విజ్ఞాపన పత్రాలు సైతం అందించారు. ఈ స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డితో పాటు స్థానిక ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, స్థానిక తహసిల్దార్ సరోజిని, డిఎల్డివో అలివేలు మంగమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల మధు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ లక్ష్మీ తులసి, ఎంపీడీవో చంద్రకుమారి పలువురు డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖధికారులు, మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులున్నారు.

## ఇళ్ల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరు ఆగదు

### సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జగనన్న కాలనీ, టిట్కో గృహాల లబ్ధిదారుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సీపీఐ పోరు ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అన్నారు. నగరంలోని గొంటివీధి జగనన్న కాలనీ, టిట్కో గృహాల లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీపీఐ శ్రేణులు సోమవారం వారి సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ పేదలకు ఇచ్చే ఇళ్ల విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని, టిట్కో గృహాలకు లబ్ధిదారులు డిపోజిట్‌లు కట్టి ఏళ్లు గడుస్తున్నా ఆ ఇళ్లు అందించకపోవడంతో ఒక వైపు అద్దెలతో మరోవైపు వడ్డీలతో టిట్కో గృహాల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే టిట్కో గృహాలను అందించాలని, ఆ గృహ సముదాయాల్లో మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలు సరిపోదని, ఇసుక సిమెంట్ ఉచితంగా ఇస్తూ కనీసం రూ.5లక్షలు ఇవ్వాలని, అప్పుడే పేదలు దానిపై ఎంతో కొంత వేసి ఇళ్లు నిర్మించుకోగలరని ఆయన అన్నారు. ఈ గృహ లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, చేపడుతున్న సంతకాలు సేకరణకు లబ్ధిదారుల నుంచి విశేషణ స్పందన వస్తుందని, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్న దానికి ఈ స్పందనే నిదర్శనమన్నారు. ఈనెల 30న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఫిబ్రవరి 6న కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాల్లో లబ్ధిదారులు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకుంటే ఫిబ్రవరి 22న విజయవాడలో చేపట్టనున్న మహాధర్నాలో లబ్ధిదారులు పాల్గొనాలని, ప్రభుత్వం లబ్ధిదారుల సమస్యలు తీర్చే వరకు అలుపెరుగని పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పట్ట ప్రభావతి, మహిళా నాయకురాళ్లు నీలవేణి, ఎచ్చెర్ల లక్ష్మి, ఎచ్చెర్ల భాగ్యం, ఎచ్చెర్ల సావిత్రి, ఎచ్చెర్ల చిన్న, కొర్లకోట కొండలరావు, ఎచ్చెర్ల అప్పారావు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను తెలుసుకోవడానికే ప్రజల వద్దకు

### స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : సీఎం వైఎస్ జగన్ పరిపాలన జనం మెచ్చిన పాలన అని, జన సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొ న్నారు. మూడేళ్ల జగన్ పాలనలో ఆంధ్ర ప్రదేశ్ జనం ఆనందగా ఉన్నార న్నారు. సోమవారం ఆమదాలవలస మండల పరిధిలోని చీమలవలస గ్రామంలో 93 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం లో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొ న్నారు. ఇంటింటికీ వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధిప త్రాలను స్పీకర్ అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ప్రజానీకంతో ముఖాముఖిగా మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అని ఆయన తెలియజేశారు. గత మూడేళ్ల జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉంది అంటూ అడిగి తెలుసుకున్నారు. నవరత్న పథకాలు అమలు ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపడ్డాయి అన్నారు. జగ న్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాగా పని చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి స్థానిక నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ కూటీకుప్పల సన్యాసిరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ వెంకటరమణ, సోమరాజు జగన్నాథం, సర్పంచులు ఎంపీ టీసీలు ఎన్ని రామచంద్రరావు, చిలకలపల్లి సురేష్, సైలాడ దాసు నాయుడు, మొండేటి కుర్మారావు, దశరథ, పొన్నాడ కృష్ణారావు, రాయి చిన్నారావు, గురుగుబెల్లి చంద్రయ్య, గురుగుపల్లి చలపతి, టి.రామారావు, గురుగుబెల్లి నీలారావు పొన్నాడ రాము తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నడిపించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - టెక్కలి : "ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు" అని ప్రాణ త్యాగాలు, ఎమ్మెల్యే, ఎం.పి.ల పదవి త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నడపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు ప్రభుత్వానికి కోరారు. సోమవారం టెక్కలి సబ్ కలక్టర్ కార్యాల యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయుటకు 36 మంది ప్రాణ త్యాగాలు, 26 వేల ఎకరాల భూములను రైతుల త్యాగాలతో, 67 మంది శాసన సభ్యులు, 7 గురు ఎం.పి.లు పదవులకు రాజీనామాలతో విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను నేడు బిజేపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయుటకు పూనుకుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అమ్మి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.జిల్లా సమితి సభ్యులు యర్ల గోపి, పాల పోలా రావు, బి.అప్పారావు, లోపింటి మనోహర్, చింతలగార భూపోరాట సమితి సభ్యులు ఎస్.భాస్కర రావు, ఎస్.రామ్మూర్తి, బి.వేణు గోపాల్, టి.జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి

### రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం మండలం అమల పాడులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ముందుగా దేవతకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా సమస్యలను వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పుక్కళ్ల గురయ్య నాయుడు, సర్పంచ్ దున్న రత్నంబాలరాజు, ఎంపిటిసి ఆరుద్రమ్మ వీరాస్వామి, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు, జిల్లా వైస్ జెడ్‌పిటిసి పాలిన శ్రావణి శ్రీనివాసరావు, సర్పంచ్ వద్ది కరుణాకర్, భాస్కరరావులు పాల్గొన్నారు.

## పిటీషనర్ల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎస్పీ జి ఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 31 మంది పిర్యాదు దారుల నా నుంచి అర్జీలు స్వీకరించారు. పిటీషనర్ల బాధలు, సమస్యలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడాతూ వారి యొక్క సమస్యల పట్ల సానుకలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని సంబదిత అధికారు లకు ఫోన్ ద్వారా సూచనలు చేశారు. కుటుంబ కలహాలు 7, సైబర్ మోసాలు 2, భూవివాదాలు 6, పాత పిర్యాదులు 7 ఇతరత అంశమలు 9, ఇలా పలు సమస్యలపై వారికున్న సమస్యలను ఎస్పీ ముందు విన్నవించారు. పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ తోపాటు అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు పిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్రధర యువజన సంఘ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ పోటీలు నాకౌట్,లీగ్ విధానంలో పోటీలు నిర్వహించ బడునని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదుతో పాటు మెమొంటోలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చక్ర పెరమల్ల స్వామి ఆలయ ప్రాంగణం లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పి.కృష్ణారావు,శ్రీ చక్రధర యువజన సంఘం అధ్యక్షులు పొందల మురళీధర్, పి.జానకి రామయ్య, జిప్రశాంత్, ఎస్ సుధాకర్‌రావు, ప్రవీణ్, మదన్, విజయరామరాజు, మనోజ్, తేజేశ్వరరావు, రామమూర్తి, శేషగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్వీనర్‌లతో సేవలు ప్రజలకు మరింత చేరువ

విశాలాంధ్ర - హిరమండలం : సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ కన్వీనర్‌లు ఇటు ప్రభుత్వనికి ప్రజలు కు మధ్య న వారధి లాంటి వారని మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్ లు అన్నారు. సోమవారం హిరమండలం పిఎసిఎస్ కార్యాలయం మేడమీద వైస్సార్సీపీ శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవి సురేష్, మీసాల రామకృష్ణ లు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయ వ్యవస్థ, సచివాలయ కన్వీనర్ ల వ్యవస్థ తీసుకొచ్చారని దీనిపై టీడీపీ నాయకులు చేస్తున్న దు ష్ప్ర చారం తగదని వారన్నారు. ప్రభుత్వ పథకాలు కుల మత, వర్గ, పార్టీ లకు అంతీతంగా రాష్ట్ర ప్రజలకు ప్రతీ పథకం చేరువయ్యే దిశగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంటే చూచి ఓర్వలేకే టీడీపీ నాయకులు విమర్శలు చేయడం వారి దిగ జారుడు రాజకీయ లకు నిదర్శనమని అన్నారు. సచివాలయ కన్వీనర్ లు బూర శ్రీనివాస్, మీసాల శంకర్ రావు, వుల్లా రమణ, కె.పాల్గుణరావు, టి, తవుడు, గొర్లె సురేష్, మీసాల రామరావు తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాల్ని పరామర్శించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం గోవిందపురం పంచాయతీ ఎరకన్న పేట గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ ఈశ్వరెడ్డి మాతృమూర్తి, ఇటీవల మృతి చెందటంతో ఆ కుటుంబ సభ్యులను సంతబొమ్మాళి జెడ్పిటిసి పాల వసంతరెడ్డి సోమవారం పరామర్శించారు. అలాగే కోటబొమ్మాళి మండలం కమలనాభాపురం పంచాయతీ సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షులు హేమసుందర రాజు కుమార్తె ఇటీవల కొద్దీ రోజులు ముందు మృతి చెందటంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు, వైస్ ఎంపీపీ నక్క చింతామణి బీమారవు, రాజారెడ్డి, కూరాకుల అప్పారావు, మోహనరావు, మాధరావు, అబ్బారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

## పెద్ద శ్రీరాంపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే బెందాలం అశోక్ తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి మూడేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను గురించి తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలు ఒక్క ఛాన్స్ అంటూ జగన్ మోహన్ రెడ్డికి అవకాశం ఇచ్చి ఇదేం కర్మ రా బాబు అన్న దుస్థితిలోకి వచ్చారన్నారు. జగన్ ను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు రోజుకు ఒక నిబంధనలు పెడుతూ రైతులకు ఇబ్బందులు కలిగించడమే తప్ప పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరపడం లేదన్నారు. మిల్లులో ధాన్యం అన్లోడింగ్ తీసుకోక, రోడ్లపైనే రైతులు కాపలా కాయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశారు. పార్టీ అధికారంలో ఉన్న, లేకపోయినా, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీకి నిజమైన అండ, దండ కార్యకర్తలే అన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోవాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదిన విమల, మాజీ సర్పంచ్ మాదిన రామారావు, నాయకులు కామేష్ రెడ్డి, మర్రిపాటి పూర్ణచంద్ర, బొడ్డ రామ్ కుమార్, టీవీ రమణ, పూనా ర వికుమార్, పిలక చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం... యువ ప్రభంజనం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : టీడీపీ భవిష్యత్ నాయకుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుంచి ప్రారంభించనున్న యువగళం ఓ యువ ప్రభంజ నమని టీడీపీ నాయకులు అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలోని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ కార్యాలయంలో శంకర్ సతీమణి గొండు స్వాతి శంకర్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుకు కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియ జేసేందుకు ఈ నెల 27న లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రను ప్రారంభించ నున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 400 రోజుల పాటు 100 నియోజకవర్గాల్లో 4000 కిలోమీటర్ల మేర చేపడుతున్న యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులన్నీ ఐక్యమత్యంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. లోకేష్ స్ఫూర్తితో గొండు శంకర్ నియోజకవర్గంలో టీడీపీ అభివద్ధికి ఎంతో కషి చేస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ టీడీపీ పూర్వ వైభవానికి, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా శంకర్ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. అనంతరం లోకేష్ పుట్టినరోజును పురష్కరించు కొని మనో వికాస కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు పాంగ్రంకి శంకర్, పి.వి రమణ, కంచు దశరథ, అంబటి లక్ష్మీరాజ్యం, రెడ్డి శంకర్, నాగేంద్రయాదవ్, గొండు వెంకట రమణమూర్తి, బడగల వెంకటప్పారావు, పంచిరెడ్డి అప్పల నాయుడు, కొయ్యాన జగదీష్, మైగాపు ప్రభాకర్, మూకళ్ల శ్రీనివాసరావు, ఎందు చిన్నారావు, అంబటి వైకుంతం, బగ్గు నలమహారాజు, బుర్రి మధు, యాట పద్మ, ఎంపిటీసీ వాడాడ నాగేశ్వరరావు, రుప్ప రమణమూర్తి, రుప్ప భాస్కర్, కల్లి ఎర్రన్నాయుడు, మజ్జి సింహాద్రి, కల్లి ఎర్రన్నరెడ్డి, చీపురు రమణ, చెన్నా రమణ, రావుల గాంధీ, ఎందు అమ్మన్నరావు, దేవళ్ల విస్సు, కుంచాల ఆదినారాయణ, సింతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ఆపడం ఎవరి తరం కాదు

### రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు

విశాలాంధ్ర - పలాస : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆపడం ఎవరి తరం కాదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. సోమవారం పలాస టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సమ్మే పరిస్థితి లేరని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమావేశాలు, పర్యటనలు చేస్తుంటే వారి సమావేశాలకు ప్రజలు పోటెత్తుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోతే పాదయాత్ర చేసేవాడా.. అని ప్రశ్నించారు. దేశంలో రాహుల్‌గాంధీ, తెలంగాణలో వైస్ షర్మిల పాదయాత్రకు అనుమతితో పాటు భద్రత కల్పిస్తున్నారని చెప్పారు. ఆంధ్రాలో మాత్రం జగన్ జీవో నెం.1 తెచ్చి సభలు, సమావేశాలకు అనుమతించకుండా ప్రభుత్వం అడ్డుపడడం దారుణమన్నారు. ప్రతిపక్ష నాయకులు సభలు సమావేశం నిర్వహించేటప్పుడు ప్రభుత్వం భద్రత కల్పించాల్సిన ఉన్నప్పటికీ ఆ దిశగా భద్రత కల్పించక పోవడం వల్లే సుమారు 11 మంది ప్రాణాలు బలయ్యారని, అందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. లోకేష్ పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా యువత ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, పాదయాత్ర విజయవంతం ఖాయమన్నారు. సమావేశంలో గాలి క్రిష్ణారావు, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్, బి.నాగరాజు, ఎస్.నవీన్, కొవ్వూరు సురేష్, జోగ మల్లి, దొక్కరి శంకర్, పి.చక్రధరలు పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు : సి.ఐ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పలాస : ఇంటర్ ప్రాయంలో మంచి ఆలోచనలు చక్కని ప్రవర్తనతో విద్యాప్రయాణం సాగించాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్ మీ సొంతం అవుతుందని కాశీబుగ్గ సి,ఐ బి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశించారు. మన స్నేహితులను బట్టి మనల్ని అంచనా వేయవచ్చని, అందువలన మంచి వారితో స్నేహం చేయాలన్నారు. క్షణిక ఆనందాలు, క్షణికావేశాలకు లోను కాకుండా విద్యార్థి జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని అన్నారు. తాత్కాలిక ఆనందాలకు లోను కాకుండా చదువులో సంతోషాన్ని ఎంచుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బాడా వెంకటమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి, ఎజిఎంవో పి.చిరంజీవులు, అధ్యాపకులు హనుమంతు రామ్మోహనదొర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## బాగా పని చేయండి.. గరిష్ట వేతనం పొందండి

### డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఉపాధి హామీ పథకం వేతన దారుడు బాగా పనిచేసే గరిష్ట వేతనం పొందాలని జిల్లా నేటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టి రాజు కూలీలను కోరారు. సోమవారం మండల పరిధి పొన్నాడ పంచాయతీలోని కమ్మపేట ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం చట్టం ప్రకారం కూలీలు పని ప్రదేశాల్లో రెండు పూటలా ఎనిమిది గంటలు పనిచేయాల్సి ఉందని, అయితే కనీసం 6 గంటల సమయం సమయపాలన పాటించి పనులు చేసినట్లయితే రూ. 257 వేతనాన్ని పొందవచ్చు అన్నారు. చేసిన పనికి కొలతల ప్రకారం వేతన చెల్లింపులు జరుగుతాయి అన్నారు. సొంత వ్యవసాయ పనులు చూసుకుంటూ ఉపాది పనులు చేసుకునే వెసులుబాటు ఉందని, దీనిని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇక్కడ మీరే యజమానులని, ఉద్యోగులందరూ మీకు సహాయకులుగా మాత్రమే ఉంటారని పేర్కొన్నారు. గ్రామాలలో సుస్థిర వనరులు సృష్టించుకోవలసిన బాధ్యత మీదేనని, చెరువులు, పంట కాలువలు పనులు చక్కగా చేసినట్లయితే నీటి నిల్వ సామర్థ్యం పెరగడం ద్వారా పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభించడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు దిగుమతి అవుతాయన్న ఆయన భూగర్భ జలాలు కూడా పెరగడం ద్వారా తాగునీటి ఇబ్బందులు కూడా తీరుతాయని తెలియజేశారు. జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్క వేతనదారుడు 100 రోజులపాటు పనులకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో పిడి వెంట ఏపీవో శోభారాణి, ఈసీ నారాయణమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు నాయుడు, రమణ, ఇతర ఉపాది సిబ్బంది పాల్గొన్నారు.

## తైక్వాండో క్రీడలో కిషోర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి కిషోర్ స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ 2 విద్యార్థులు జిల్లా స్థాయిలో తైక్వాండో క్రీడలో మంచి ప్రతిభ కనబరిచారని శిక్షకుడు జగదీశ్వర రావు తెలియజేశారు. ఈ నెల 22వ తారీఖున జరిగిన 23 జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరీలో ఎల్. అక్షిత కెడెట్ కేటగిరిలో ఎస్ దీపక్ జూనియర్స్ కేటగిరీలో కె.హర్షిత (హాని) బంగారు పతకాల గెలుపొందారని, సబ్ జూనియర్ కేటగిరీలో కె.గణేష్, పి.ఉజ్వల్ రెడ్డి కెడెట్ క్యాటగిరిలో సాగర్ బ్రాంచ్ మెడల్స్ కైవసం చేసుకున్నారన్నారు. టెక్కలి మండలం ప్రాథమిక ఉన్నత పాఠశాల పెద్దసానకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో విజయం సాధించారని ప్రధానోపాధ్యాయులు టి. అప్పలస్వామి తెలియజేశారు. సబ్ జూనియర్ కేటగిరీలో డి. రోషిత కెడెట్ క్యాటగిరీలో ఆర్.ఢిల్లేశ్వరి బంగారు పతకాలు సాధించారని, బి.మాధురి, ఎస్.జోషిత సిల్వర్ మెడల్స్ పొందగా దుబ్బాక హరికృష్ణ బ్రాంచ్ మెడల్ సాధించారని వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరరావు తెలియజేశారు. మీరు విజయం పట్ల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం : ఏపీ శిష్టకరణ సంఘం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అంధ్రప్రదేశ్ లో శిష్టకరణ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్‌పర్సన్, 12 మంది డైరెక్టర్లను నియమించి వారినే మరో రెండేళ్ల కొనసాగిస్తు ఉత్తర్వులు జారీ చేసి శిష్టకరణ కులం పై తమకున్న అభిమానాన్నీ మరో సారి నిరూపించిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి మేము రుణపడి ఉంటామని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలిమహంతి ఉమామహేశ్వరరావు, అడ్మిన్ కార్యదర్శి సదాశివుణి కృష్ణలు అన్నారు. పదవీకాలం పొడుగించునందుకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఓ ప్రైవేటు భవనంలో సమావేశం లో వారు మాట్లాడారు. గతంలో బీసీ జాబితాలో చేర్పించింది దివంగత నేత వై ఎస్ రాజశేఖరరెడ్డి అని, కార్పొరేషన్ ఏర్పాటు చేసింది జగన్‌మోహన్‌రెడ్డి కనుక వైఎస్ కుటుంబానికి శిష్టకరణాలు ఋణపడి ఉన్నారని అన్నారు. ప్రభుత్వం నియమించిన ప్రస్తుత చైర్‌పర్సన్, డైరెక్టర్లకు, ఏపి, శిష్టకరణ సంఘం తరుపున అభినందిస్తున్నామన్నారు. ఏపీ లో ప్రస్తుతం బిసి డి లొ ఉన్న తమకులాని బిసి ఏ లొ చేర్పించేందుకు సి ఎం సహకరించాలని, దీని కోసం ప్రస్తుత కార్పొరేషన్ టీమ్ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ఈ విషయంలో బిసి కమిషన్ ఎదుట పరిస్థితులు వివరించి నివేదికలు సమర్పించామన్నారు. ఈ విషయంలో బిసి కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ కి సహకరించమని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు అంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం జాయింట్ సెక్రటరి ఉరిటి రాధాకృష్ణన్, డాక్టర్ శ్రీనివాసపట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు విందు కార్యక్రమంలో మామిడి శ్రీకాంత్



విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : మండలంలోని క్రిష్టాపురం గ్రామానికి చెందిన నక్కాన తిరుపతిరావు,ప్రభ దంపతుల కుమార్తె జాహ్నవి ఓనేలా పంక్షన్‌కు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొని చి॥జాహ్నవి ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కిలారి త్రినాధులు, కిలారి వెంకటరమణ,గంగు దుర్గారావు, పైల తవిటినాయుడు,కిలారి ప్రసాదరావు, కోటిపల్లి జగన్నాధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దానం కార్మికులకు శివాజీ సంఘీభావం

విశాలాంధ్ర - సోంపేట : జిల్లాలో ప్రతిష్ఠాత్మకమైన ఉద్దానం మంచినీటి పథకం కార్మికులకు రాష్ట్ర మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత గౌతు శ్యామసుందర శివాజీ సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ మండలం బారువ పంపుహౌస్ వద్ద నిరసన చేపడుతున్న ఉద్దానం కార్మికుల వద్దకు వెళ్లి ఆయన పలు విషయాలు చర్చించారు. తెలుగుదేశం పరిపాలనలో ఎన్నడూ ఉద్దానం పథకం గాని, గ్రామీణ నీటి పథకాల కార్మికులకు గాని ఇబ్బందులు పెట్టలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో సుదీర్ఘ కాలంగా వేతనాలు చెల్లించకుండా బకాయిలు ఉంచడం సమంజసం కాదని అన్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

## మృతుని కటుంబాలను పరామర్శ

విశాలాంధ్ర - పలాస : మండలంలో గురుదాసుపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సొర్ర కామేశ్వరరావు తండ్రి సొర్ర చినబాబు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ మాధవరావు, దువ్వాడ రవి, గొరకల షన్ముఖరావు, బొత్స షన్ముఖరావు, సూర్య, మడియ వాసదేవ్, పాలిన కృష్ణారావులు ఉన్నారు.

## క్రీడా కారులను అభినందించిన ఐతమ్ డైరెక్టర్

విశాలాంధ్ర - టెక్కలి : కాలేజీ స్థాయిల్లో సాంకేతిక జెఎన్టియు కాకినాడ యూనివర్శిటీ నిర్వహించిన పలు విభాగాల పోటీల్లో గెలుపొందిన ఐతమ్ క్రీడాకారులకు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు సోమవారం అభినందించారు. 102 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 180 కేజీల బరువు ఎత్తి బంగారు పతకంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఐటి ఫైనల్ ఇయర్ విద్యార్థి కర్రి వినోద్ కుమార్ కు,ఎంటెక్ చదువుతున్న బిర్లంగి రాజశేఖర్ 55 కేజీల విభాగంలో 125 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని గెలుపొందగా సివిల్ ఫైనల్ ఇయర్ కు చెందిన బవిరి తేజేశ్వరరావు 61 కేజీల విభాగంలో 100 కేజీల బరువెత్తి వెండి బహుమతులను సాధించారు. వీరితో పాటు మార్చినెలలో చండీఘర్ లో నిర్వహించనున్న జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీకి మెకానికల్ ఫైనలియర్ విద్యార్థి ఎ.లోకేష్ ఎంపికకావడంపై ఆయన ఆనందించారు. శారీర దారుఢ్య పోటీల్లో తృతీయ ఏడాది సివిల్ విద్యార్థి వి.తేజేశ్వరరావు 55 కేజీల విభాగంలో రజితం, ఇదే బ్రాంచి ఫైనల్ ఇయర్ కు చెందిన మరో విద్యార్థి ఎ.సాయి క్రిష్ణ 60 కేజీల విభాగంలో రజిత పతకాలను గెలుపొందారు. వీరందరికీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ మురళీధర్, పిడిలు ఎస్.లక్ష్మణ మూర్తి, టి.మురళీమోహన్, జె.తేజశ్వరి, వెంకట్ లు విద్యార్థులకు అభినందించారు.

## శ్రీ చక్రధర యువజన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్రధర యువజన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షలు గా పొందల మురళీధర్, ఉపాధ్యక్షులుగా లండ బాలక్రిష్ణ, దోలాయి రామమూర్తి, ప్రధాన కార్యదర్శిగా పిరియా మనోజ్, సహ కార్యదర్శి గా బొయిరాగి తాతయ్య,కోశాధికారిగా ఎస్ వి మదన్, సహాయ కోశాధికారి గా తెప్పల రామారావు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శులుగా గుర్రాల దివాకర్, జన్ని దాశరధి గెస్ట్ ఆర్గనైజర్సాగుర్రాల తేజేశ్వరరావు, శానాపాత్రుని లక్ష్మణ మూర్తి, కార్యవర్గ సభ్యులుగా మాదిన రవి, యర్ర ఉమాపతి, లండ కేశవరావు, బోగే రుద్రమ్మ,తెప్పల రాజు, గౌరవ సభ్యులు, సలహదారులుగా పొందల క్రిష్టారావు, ఎస్పీ నారాయణస్వామి, పొందల శ్రీరాంబాబు, బార్ల జగన్నాథం, బొడ్డ మోహనరావు, గొండ్యాల రామమూర్తి, బొర్ర నర్సింహమూర్తి, గొండ్యాల ప్రశాంత్, పొందల జానకి రామయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యువజన సంఘం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.

## మా గూడెం వాసుల గోడు వినరూ...

విశాలాంధ్ర - బూర్జ : జనవరి ఇరవయ్యో తేదీన వైకుంటపురం పంచాయతీ పరిధిలోని అల్లివల్లిగూడెం వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ అశోక్ బాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తులంతా కలిసి పేలుళ్లు నిలిపి వేయాలంటూ డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. గ్రామాన్ని పరిశీలించిన అనంతరం ఏడీ మైన్స్ వారు అందించిన నివేదిక ప్రకారం, నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు నిర్వహించినట్లైతే నిర్వాకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. గ్రామస్థుడైన శోబన్ బాబు మాట్లాడుతూ మేమంతా సవర తెగకు చెందిన ఆదివాసి గిరిజనులమైన మేము కొండల పైన పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని. చింతల కొండ అనుసంధానంగా. ఉన్నటు వంటి లక్ష్మీ పురం కొండ కొన్ని సంవత్సరాలు నుండి క్వారీ పని చేసియున్నా మేము ఏప్పుడూ అభ్యంతరం చేయ్యలేదని తెలిపారు. ఒకప్పుడు జాకీలతో డ్రిల్లింగ్ చేసి చిన్న చిన్న స్టింగ్ చెయ్యడంతో మాకు ఎలాంటి ప్రమాదం జరగ లేదని తెలిపారు. గత మూడు నెలలుగా ఆ పరిస్థితి లేదని, రిగ్గు ద్వారా డ్రిల్లింగ్ చేసి పెద్ద పెద్ద బ్లాస్టింగులు చేయడం వలన ఇల్లు కదలడం, బీడులు ఏర్పడటం జరుగుందని అన్నారు. దీనివలన వృద్దులు, చిన్నపిల్లలు అంతా భయంతో వణికిపోతున్నారని, రాత్రిపూట శబ్దాలకు నిద్రలేక భయంతో వణికిపోతున్నామని తెలిపారు.గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించామని,ఇప్పటికైనా మా గూడెం వాసుల గోడు విని సాధ్యమైన త్వరగా పేలుళ్లను నిలువరించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు.

## ఇద్దరు ముద్దాయిలకు 20 ఏళ్లు కారాగార శిక్ష

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జి సిగాడం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021వ సంవత్సరంలో అత్యాచారం మరియు పోక్సో చట్టం కింద నమోదు కాబడిన కేసులో ఇద్దరు ముద్దాయిలు మైనర్ బాలికను బలవంతంగా రేప్ చేసినందుకు కోర్టు సాక్ష్యాలు విచారణ జరిపిన పిదప సోమవారం శ్రీకాకుళం 3వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఇద్దరు ముద్దాయిలుకు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష తోపాటు జరిమానా విధించారు. పై కేసులో దర్యాప్తులో ఇన్వెస్టిగేషన్ అధికారిగా మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పి ఎస్ వాసుదేవరావు వ్యవహరించారు.

## అనర్హుల పింఛన్లపై చర్యలు తీసుకోకపోవడం తగదు

### టీడీపీ జిల్లా అధ్యక్షులు 'కూన రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : అనర్హులకు అందుతున్న పింఛన్లపై పూర్తి సమాచారంతో పిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్న జిల్లా కలెక్టర్, డీఆర్డీఏ పీడీతో పాటు మండల, పంచాయతీ స్థాయి అధికారులందరినీ లోకాయుక్తకు లాగుతానని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ హెచ్చరించారు. మండలంలో అనర్హులు పించన్లపై తీసుకున్న చర్యలు పై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులను ప్రశ్నిం చారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. జిల్లాల్లో పింఛన్ల మంజూరులో భారీ స్కాం జరిగిందని ఆరోపించారు. ఆముదాలవలస నియోజకవర్గంలో రెండు విడతలలో నూతనంగా మంజూరైన పించన్లలో తప్పుడు స్టదరన్ ధృవపత్రాలతో 2000 అనర్హులకు వికలాంగులకు జరిగిందని ఆరోపించారు. ఆముదాలవలస నియోజకవర్గంలో రెండు విడతలలో నూతనంగా మంజూరైన పించన్లలో తప్పుడు సదరన్ ధృవపత్రాలతో 2000 అనర్హులకు వికలాంగ పింఛన్లు వచ్చాయని చెప్పారు. ఒక్కక్కరి వద్ద వైసీపీ నాయకులు రూ 50 వేలు తీసు కుని తప్పుడు పత్రాలతో వికలాంగ పింఛన్లు మంజూరు చేయించారని ఈ స్కాంలో సుమారు 10 కోట్లు రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి బలగ శంకరబాస్కర్, బాడాన గిరి, కె. శ్రీనివాసరావు. ఎస్. రమణ తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ జాతీయప్రదాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా జిల్లా తెలుగుయువత అర్గనైజేషన్ సెక్రటరీ దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు), కింజరాపు యువసేన కొత్తపేట వారి ఆద్వర్యంలో కొత్తపేట, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డు పై ఉన్న వృద్దులకు, యాచకులకు పండ్లు,రొట్టెలను సోమవారం పంపిణీ చేశారు. కొత్తపేట కొత్తమ్మతల్లి ఆలయంలో నారా లోకేష్ జన్మదినం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌ను కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత అర్గనైజేషన్ సభ్యులు, కింజరాపు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో టెక్కలి క్రీడాకారులు హవా

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి టైక్వాండో క్రీడాకారులు మరోసారి తమసత్తా చాటారుని చీఫ్ కోచ్ నర్సిపురం శేఖర్ తెలిపారు.సబ్ జూనియర్స్, క్యాడట్స్, జూనియర్స్ మరియు సీనియర్స్ బాల బాలికల విభాగం లో పోటీపడ్డారని, సీనియర్స్ బాలికలు విభాగం లో బొడ్డ. గేయామృత,ఆర్.హాసిని, పి.కుమార్, ఎమ్.హరి, ఎల్.తరుణ్, యం.జస్వంత్, బి.కమల, ధరిణి, లిఖిత్, రాకేష్ వర్మ. మొత్తం 16 బంగారు పతకాలు 17 వెండి మరియు 05 రజత పతకాలు సాధించారని తెలిపారు.ఈ పోటిల్లో ఉత్తమ రెఫెరీ గా సురేష్, జగదీష్ లు వ్యవహరించారని, గెలుపొందిన క్రీడాకారులకు శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్ మోహన్ నాయుడు అవార్డులు ప్రదానం చేశారు.

## మహారాణిని కలిసిన నాయుడు రాజశేఖర్

విశాలాంధ్ర - జలుమూరు : శ్రీముఖ లింగేశ్వర ఆలయం వంశపారంపర్య శాశ్వత ధర్మకర్త, పర్లాకిమిడి మహారాణి కళ్యాణి గజపతిని స్వయంగా కలిసి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీముఖలింగేశ్వర క్షేత్రాన్ని ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి కార్యాలయానికి మీ తరఫున విజ్ఞప్తి చేయాలని ఆయన మహారాణిని కోరారు. అదేవిధంగా యునెస్కో జాబితా లోకి త్వరలో కరపత్రం విడుదల చేయడం జరిగిందని, ఆలయ అభివృద్ధి కొరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు చర్చించడం జరిగిందని ఆమె కు వివరించారు. ఆయన వెంట అర్చకులు ఎన్ అచ్యుతరామయ్య తదితరులు ఉన్నారు.

## ఘనజీవామృతంతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ముద్దాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు ఘనజీవామృతం ఎరువును తయారు చేసుకున్నారు. దీని తయారీలో రైతులకు ఎటువంటి ఖర్చు అనేది ఉండదని, అలాగే ఈ ఘనజీవామృతంపై ట్రైకోడెర్మావిరిడి అనే జీవన ఎరువును దీనికి కలిపి ఈ మిశ్రమాన్ని పంటలకు ఉపయోగించడం వలన భూమిలోని పంటకు అవసరమైన సూక్ష్మజీవులు వృద్ధి చెంది అలాగే పంట దిగుబడి కూడా పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి మరియు అప్పల నరసయ్య పాల్గొన్నారు.

# సాయుధపోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నగరం లోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి నేతాజిలాంటి గొప్ప వ్యక్తి కృషి ఫలితంగా స్వాతంత్య ఫలాలు అనుభ విస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె శివశంకర్ మాట్లాడుతూ దేశములోనే ప్రతిష్ఠాత్మకమైన సివిల్ సర్వీసెస్ లో మంచి ర్యాంక్ సాధించి కూడా దానిని విడిసి పెట్టి భారత స్వాతంత్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అంతేకాకుండా భారత జాతీయ సైన్యమును ఏర్పాటు చేసి తన పిలుపుతో ఎంతోమంది దేశ భక్తులను తన సైన్యంలో చేరేటట్లు చేసి దేశ స్వాతంత్ర్యపోరాటం చేశాడని విద్యార్థినిలకు తెలియజేచారు అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం మనందరి అదృష్టమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకట అప్పారావు,మజ్జి శ్రీనివాసరావు, రామ కుమార్, లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



కవిటి : సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన ఘనుడు సుభాష్ చంద్రబోస్ అని సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి అన్నారు.ఈ మేరకు సోమవారం మండలంలోని బెజ్జిపుట్టుగ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి విగ్రహ దాత పి వి ఎస్ రాంబాబు చేతులమీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముందుగా సర్పంచ్ నారాయణస్వామి,చక్రధర యువజన సంఘం అధ్యక్షులు పి మురళీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ గాంధీజీ యొక్క అహింసా వాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ భావించారని అన్నారు. బోస్ మరణం నేటికీ మిస్టరీ గానే మిగిలి ఉందని అన్నారు.సుభాష్ చంద్రబోస్ పోరాటానికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని పరాక్రమ దివస్ గా ప్రకటించింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి కృష్ణారావు, ప్రధానోపాధ్యాయురాలు శశికళ,గ్రామస్తులు జి రామ్మూర్తి,జగన్నాథం, ధనుంజయ, ప్రవీణ్, రామారావు, మనోజ్, ప్రేమ్, దివాకర్, తేజేశ్వర రావు,సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్ర బోస్ 126 జయంతి ఏస్ వి జె ఆవరణంలో ఏస్ వి జె ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ యూనిట్ 1,2 ఎస్ వి జె జూనియర్ కాలేజీ యూనిట్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుభాష్ బోస్ చిత్ర పటానికి పూలతో అలంకరణ చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో ఏ ఓ జోష్ కుమార్,ప్రిన్సిపాల్ వి సత్యనారాయణ,హై స్కూల్ హెడ్ మాస్టర్ బి జగ్గారావు, భీమరావు, ఎస్ ఎస్ ఎస్, పీ ఓ లు భాస్కరరావు, మహేష్, జగన్నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

- కవిటిలో... శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి ప్రిన్సిపల్ బిందు మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో నివాళులు అర్పించారు.అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విశిష్టత అతని భారతదేశానికి చేసిన సేవలు విద్యార్థుల ఉద్దేశించి సోషల్ ఉపాధ్యాయులు దుర్యోధన వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని పెద్ద ఎర్ర గోవింద పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు దేవదాస్ కొవ్వొత్తులను వెలిగించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, యువజన సంఘ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- గొర్లపాడులో... మండలంలోని గొర్లపాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు సీతంనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు ప్రతి ఒక్కరు ఆచరించాలని బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరవు అన్నారు. సోమవారం నేతాజీ

జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.వి.రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, వాసంతి, అరుణకుమారి, కృష్ణవేణి, లక్ష్మీబాయి, రాజేశ్వరి, విష్ణు ఆచారి, రామన్నాయుడు, రవితేజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్వాతంత్ర్య పోరాటంలో అసమానమైన తెగువ ప్రదర్శించి దేశానికి స్వేచ్ఛా వాయువులు వచ్చేందుకు కీలకంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పనిచేశారని హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నక్క గణపతి పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని గాంధీస్మారక నిధితో ఏర్పాటు చేసుకున్న గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 144వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విగ్రహదాత నక్క శంకరరావుతో పాటు పి.డి నక్క గణపతి, గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పి.డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం కీలక దశలో సాయుధ మార్గాన్ని అనుసరించాలని నేతాజీ ఇచ్చిన పిలుపు ఉద్యమకారులకు ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. అజాద్ హింద్ ఫౌజ్ దళపతిగా ఆయన కీర్తి ప్రపంచం అంతా మారుమోగిందన్నారు. నేతాజీ స్ఫూర్తితో స్వాతంత్రోద్యమం పోరాటంలో ఎందరో తమ శక్తిని దారపోశారని పి.డి తెలిపారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి అందరూ పూలమాలలు వేశారు. పి.డి గణపతిని కమిటీ సభ్యులు శాలువతా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, గాంధీ మందిర నిర్వాహకులు సురంగి మోహన్ రావు, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, పందిరి అప్పారావు, వావిలపల్లి జగన్నాథంనాయుడు, మెట్ట అనంతం భట్లు, పొన్నాడ రవికుమార్, గుత్తు చిన్నారావు తదితరులున్నారు.

సంతబొమ్మాళి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాలు సందర్భంగా, సంతబొమ్మాళి, నౌపద శాఖ గ్రంథాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు ఆయా గ్రంథాలయాల శాఖ అధికారులు, కృష్ణారావు, రూపావతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో సంతబొమ్మాళి భవితా కేంద్రం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి : ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం టెక్కలి జనసేన కార్యాలయంలో ఇంచార్జ్ కణితి కిరణ్ అధ్యర్యం లో ఘనంగా నేతాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ ఈ రోజుని భారత ప్రభుత్వం అధికారికంగా పరాక్రమ్ దివస్ అని పిలుస్తారు అని మరియు ఈ కార్యక్రమం భారతదేశంలో ప్రతి భారతీయుడు జరుపుకునే జాతీయ కార్యక్రమం అని తెలిపినారు. ఏటా జనవరి 23న ఈ పరాక్రమ్ దివస్ ను భారతీయులందరు జరుపు కుంటారని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు అని తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో కొత్తూరు హరి,మెట్ట నరేష్, గణేష్, శ్యామసుందర్, వెంకటేష్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.